ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలోని యువత తమ సామర్థ్యాలు, క్రమమశిక్షణ కష్టపడేతత్వంతో వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేర్చగలరన్న విశ్వాసాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యక్తం చేశారు.

2. పేద ప్రజలకు అత్యున్నతమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు.

3. ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు చేరవేయడంలో గ్రామ సర్పంచులు కీలక భూమిక పోషించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

4. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

----------------------------

**పీఎం బాల్ పురస్కార్**

జెన్ జీ యువత ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ యువత వారి సామర్థ్యాలు, క్రమ శిక్షణ కష్టపడేతత్వంతో వికసిత్ భారత్ లక్ష్యంతో నెరవేరుస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ.... మన చేసే పనులు

సాధించే విజయాలే ఎవరూ చిన్నా, ఎవరూ పెద్ద అనే విషయాన్ని నిర్ణయిస్తాయని అన్నారు. తాత్కాలికంగా వచ్చే ఆకర్షణలు పాపులారిటీకి లొంగిపోకుండా యువత దేశాభివృద్ధికి పాటు పడిన గొప్ప వ్యక్తుల జీవితాల నుంచి మంచి విషయాలు నేర్చుకోవాలని ఆయన సూచించారు. దేశానికి యువతే ఛోదకశక్తి అని రానున్న 25 సంవత్సరాల కాలంలో వారి మేథోశక్తి అత్యంత కీలకమని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**ఎస్ఎస్డీ**

---------------------------------

**బాల్ పురస్కార్**

న్యూఢిల్లీ వేదికగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అవార్డులను చిన్నారులకు ప్రదానం చేసారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, క్రీడలు లాంటి 6 విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందజేశారు.

**ఎస్ఎస్డీ**

-------------------------------

**నిర్మల్ – కిషన్ రెడ్డి**

పేద ప్రజలకు అత్యున్నతమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రిలో దాదాపు 23 కోట్లతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ ను జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఆధిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాయన్నారు. జిల్లాలో వ్యసాయం, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలను పెంచే దిశగా చర్యలు

తీసుకుంటున్నామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మేరుగైన, నాణ్యమైన ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.

**పీటీసీ - నిర్మల్**

---------------------------

**జూపల్లి**

నాఫెడ్ ద్వారా తక్షణమే సోయాబిన్ కొనుగోళ్లు చేపట్టాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్బంగా రైతుల సమస్యలపై ఇరువురు మంత్రులు చర్చించారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కేంద్ర మంత్రని కోరారు.

**పీటీసీ - నిర్మల్**

----------------------------------

**పొన్నం ప్రభాకర్**

ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు చేరవేయడంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు కీలక భూమిక పోషించాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి కోరారు. గజ్వేల్ నియోజకవర్గం సర్పంచుల సన్మాన కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు,. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతి సమగ్ర ప్రగతి లక్ష్యంగా అమలు జరుపుతున్న కార్యక్రమాలను అదికారులతో సమన్వయం ఏర్పరుచుకుని అమలు  జరపడంలో ప్రజా ప్రతినిధులు కీలకంగా వ్యవహరించవలసి ఉందని అన్నారు.

**పీటీసీ - సిద్దిపేట**

------------------------

**సిపిఐ...**

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాల సందర్బంగా హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూం భవన్‌లో రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

సాంబశివరావు పార్టీ జెండాను  ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము ఎల్లెడలా ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాలపై పోరాటాలు సాగిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రధాన పట్టణాలు, గ్రామ శాఖల పరిధిలో  కూడా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు.

**( డెస్క్)**

------------------------------

**మహబూబ్ నగర్ జిల్లా పోలీస్**

మహబూబ్ నగర్ జిల్లాలో నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జానకి తెలియజేశారు. పోలీస్  యంత్రాంగం తీసుకున్న ప్రత్యేక చర్యల కారణంగానే నేరాలు తగ్గుముఖం పడుతున్నాయని ఆమె వెల్లడించారు. గతేడాది పోలిస్తే జిల్లాలో నేరాలు 5 శాతం మేర తగ్గాయని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ సూపరింటెండెంట్ జానకి మాట్లాడుతూ...

**బైట్ ఎస్పీ – జానకి**

**పీటీసీ - మహబూబ్ నగర్**

----------------------------

**అసెంబ్లీ**

రాష్ట్ర శాసన మండలి, శాసన సభ సమావేశాలు ఈ నెల 29న ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ వర్మ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ రోజు ఉదయం  పదిన్నర గంటలకు ఉభయ సభలు ప్రారంభం అవుతాయని నోటిఫికెషన్ లో పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో సాగు నీటి రంగ సమస్యలతో పాటు పలు ఇతర అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

**పీఎస్**

------------------------

**బీఆర్ఎస్**

ఈ నెల 29 నుంచి జరగనున్న శాసన సభ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఈ రోజు తన నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి వచ్చిన నేతలతో సాగునీటి రంగంలో అనుసరించాల్సిన వ్యూహంపై చంద్రశేఖర్ రావు చర్చలు జరిపారు. కృష్ణాజలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై శాసన సభ వేదికగా బలమైన వాదన వినిపించాలని చంద్రశేఖర్ రావు సూచించారు.

డెస్క్

-----------------------------

**ప్రభాకర్ రావు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, ఎల్ఐబీ మాజీ అధినేత ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ ముగిసింది. ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు,. అనంతరం ప్రభాకర్ రావు తన ఇంటికి వెళ్లిపోయారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో 14 రోజుల పాటు ప్రభాకర్ రావును సిట్ అదికారులు విచారించారు.

డెస్క్

---------------------------

**రైల్వే**

పెంచిన రైల్వే చార్జీలు ఈ రోజు నుంచి అమలులోకి వచ్చాయి. ప్రతి కిలో మీటర్ కు ఒక పైసా చొప్పున చార్జీలను పెంచారు. సబర్బన్ ప్రయాణికులు, సీజనల్ టికెట్ దారులపై ఎలాంటి అదనపు భారం పడకుండా చర్యలు తీసుకున్నారు. సాధారణ, ప్రీమియం రైళ్లకు పెంచిన కొత్త చార్జీలు వర్తిస్తాయి. రిజర్వేషన్ ఫీజు, సూపర్ ఫాస్ట్ చార్జీలలో ఎలాంటి మార్పు లేదని రైల్వే అధికారులు ప్రకటించారు.

డెస్క్

---------------------------

**రాజన్న సిరిసిల్ల**

సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో వేములవాడ పుణ్యక్షేత్రానికి భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతున్నందున, భక్తులకు ప్రశాంతంగా దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వేములవాడ ఎఎస్పీ రిత్విక్ సాయి తెలిపారు. శాంతి భద్రతలు, మహిళల రక్షణ కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రిత్విక్ సాయి మీడియాతో మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వివిధ శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టామన్నారు.

**బైట్ ఏఎస్పీ రిత్విక్ సాయి**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

----------------------------

**భద్రాద్రి కొత్తగూడెం....**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. Logistics Skill Council, Redington Foundation సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ పొందిన వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**(పిటిసీ – భద్రాద్రి కొత్తగూడెం)**

--------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో తూర్పు, ఈశాన్య దిశ నుండి చలి గాలులు వీస్తున్నట్లు ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. వచ్చే రెండు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎస్

--------------------------------

**సీఎం – మన్మోహన్**

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక సంస్కరణలు అమలు జరపడంలో మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను ముఖ్యమంత్రి కొనియాడారు.

డెస్క్

-------------------------------